S. దానియేల్ సంపత్ కుమార్
డోర్ నెం: 147, తిరునిలై కాలని,
విచూర్ పోస్ట్, చెన్నై-600103




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**
*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260

**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

# నీకొలాయితీయ బీజము

## (The Seed of Nicolaitanism)

పలుకబడిన మాటయే మూలవిత్తనం

దాని స్థానములోనే ఆ వాక్యమును మనము పొందగలము. అది ఇప్పుడు ఇక్కడున్నది. అదే కార్యమును ఇప్పుడది చేయనున్నది. యేసు ఇలా చెప్పెను. "ఎవరైనను నా వారైతే . . . నా యందు విశ్వాసముంచు వాడు, నేను చేయు క్రియలు అతడును చేయును." కొన్ని కార్యములను చేయుటకు వారు ఆయనను అడిగినప్పుడు, ఆయన ఇలా చెప్పెను, "తండ్రి ఏది చూపునో దానినే నేను చేయుచున్నాను. దానిని మొదటిగా చూడనిదే నేను దేనిని చేయను. తండ్రి యేది చేయుట నేను చూచుచున్నానో, దానిని నేనును చేయుదును. తండ్రి ఆ కార్యమును చేయునప్పుడు, నేనిక్కడ దానిని చేతును." మీరు దానిని చూడలేకున్నారా? ఎందుకు, అది వార్తా పత్రిక చదివినట్లే యున్నది.

అది (సాతాను) మొదటిగా అంత్య క్రీస్తుగా వచ్చు చున్నది. ఇప్పుడు వాడు అంత్య క్రీస్తు కాదు, ఆత్మగా మాత్రమే ఉన్నాడు. ఆ తరువాత వాడు అంత్య క్రీస్తుగా మారెను. ఆ ఆత్మ ఒక మనిషిని తీసికొని అంత్య క్రీస్తు బోధించిన వాటినే చేయుటకు ఆ మనిషికి బోధించెను. అప్పుడు ఒక సంస్థలో ఉన్న ఒక మనిషి స్థితి ఏమిటి? మిమ్ములను చక్కపెట్టుకొనుడి. మీరు దానిని గురించి ఏ విధముగా తలంచు చున్నారో నాకు తెలియదు.

ఇప్పుడు చివరిగా అతడు మృగమాయెను. కొంచెము వేచి యున్న యెడల, దాని వివరణకు కొద్ది సమయములో వెళ్లుదము. మంచిది. ఇప్పుడు సాతాను యొక్క త్రిత్వము ఆ విధముగా ఉన్న యెడల సాతాను అన్ని సమయములలో అంత్య క్రీస్తు ఆత్మగా ఉన్నాడు. (అంత్య క్రీస్తు ఆత్మ రూపు దాల్చుచున్నది.) అబద్ధ ప్రవక్తగా, ఆ తరువాత మృగముగా రూపొందినది. ఓ, అంత్య క్రీస్తులో ఉన్న దయ్యము వలె కాదు, సాతాను పరలోకము నుండి నెట్టివేయబడినప్పుడు, అతడు క్రిందికి వచ్చి దయ్యపు స్థానమును గైకొనెను. అది అతనిలో (అబద్ధ ప్రవక్తలో) ఉన్న దయ్యమే. అంతట ఆ దయ్యము మానవ రూపము దాల్చినది. ఆ విధముగానే అది మార్చుతూ వచ్చినది.

(ఏడు ముద్రల ప్రత్యక్షత గ్రంథము నుండి తీయబడినది)

* * *

వేయుదును. ఆ నల్లబల్లపై గీచినప్పుడు మీరు దానిని చక్కగా గ్రహించ గలరు. చూడండి. నేను దానిని గమనించు చున్నాను.

మొదటిగా మీరు దీనిని జ్ఞాపకము చేసికొనుడి – అతడు మొదటిగా అంత్య క్రీస్తు ఆత్మగా ఉన్నాడు. యోహాను ఈ విధముగా చెప్పెను. "చిన్నపిల్లలారా, అంత్య క్రీస్తు ఆత్మ లోబడని పిల్లల మధ్య ఇప్పటికే క్రియ చేయుచున్నది" చూడండి. ఆ బీజము కదలుటకు ప్రారంభించినది. అప్పుడది మరుసటి సంఘ కాలములో మరొక విధముగా వచ్చినది. ఆ తరువాత సంఘ కాలములో అది ఒక సిద్ధాంతముగా వచ్చినది. ఆ తరువాతి సంఘ కాలములో దానికి కిరీటము ధరించబడినది. అది చదువు చుండగా విపులముగా లేదా? మీరు ఏ విధముగా చదివినను అది విపులముగానే ఉన్నది.

అక్కడ అతడు వచ్చుచున్నాడు. అతడు మొదటిగా ఏమని పిలువబడెను? అంత్య క్రీస్తు ఆత్మగా పిలువబడెను. ఎందుకనగా అతడు వాక్యమునకు వ్యతిరేకముగా ఉండెను. ఆ విధముగానే అది ప్రాంరభమైనది. అదియే ఈ పూర్తి కార్యమును చేసినది. దేవుని వాక్యము నుండి తిరిగి పోవుట. హవ్వ ఒక దినమున స్థూల కాయమైన కయీనుకు ఇవ్వబడినందున కాదు. అది కాదు అక్కడ జరిగినది. మొదటి కార్యముగా ఆమె చేసినదేమనగా ఆమె వాక్యము నుండి తిరిగి పోయినది. ఆమె వాక్యమునకు దూరమై పోయినది. ఆ విధముగా జీవించు దేవుని సంఘములో వ్యభిచారము మొదటిగా ప్రారంభమైనది. క్రీస్తు భార్య, ఆమె వాక్యము నుండి తిరిగి పోయినది. ఆమె వాక్యము నుండి తిరిగి పోయి దేవుని వాక్యమునకు బదులుగా రోమను సిద్ధాంతములను అంగీకరించినది. ప్రతి సంస్థకు ఏమి జరుగనై యున్నది? వారు అదే కార్యమును చేశారు.

అయితే కడవరి దినములలో మరలా దానిని తెచ్చుటకు ఆయన మార్గము ఏర్పరచునని వాగ్దానాము చేసెను. దేవుని వాక్యము భూమి పైకి వచ్చి, ఆయన ఆది యందు చేసినట్లే దేనిని మరలా ఇచ్చును? ఆ విధముగా జరుగుటకు ఏది దానిని ప్రారంభించినది? – వాక్యమునకు వ్యతిరేకమైనదే. (ఆ స్థితియే దానికి కారణము) దేవుని ఆత్మతో అతడు వచ్చునప్పుడు ఏమి చేయును (మలాకి 4:5,6) అతడు కేవలము పిల్లల మనస్సును తండ్రుల తట్టుకు త్రిప్పును. ఆ విధముగా అతడు సమస్తమును మరలా తెచ్చును.

మీరు గుర్తించుకొనుడి : ముద్రలు (ఏడు ముద్రలు) ఆ విధముగానే ఉన్నవి. అది ఆ పురుగే! వాటిని విపులపరచునప్పుడు మీరు దానిని చూడగలరు. అందు వలన మీకు నేనిప్పుడు చెప్పునదేమనగా, అన్ని కాలములలోను ఆ ఒక్క పురుగే పని చేయుచున్నది. చిన్న రకపు పురుగులు ఇక్కడ నాలుగున్నవి. అదియు ఆ విధముగానే యున్నది. అది ఒక్క ఆత్మగానే ఉన్నది. (నాలుగు గుర్రములపై వచ్చు చాడు. ప్రకటన 6:1 నుండి.) ఒకటి విడిచిన దానిని మరియొకటి తిను చున్నది. ఈ పురుగు దేనిని విడిచినదో దానిని మరొకటి తినివేసినది. ఆ విధముగానే కాండము మిగులు వరకు అవి తినివేసినవి. అయితే యోవేలు చెప్పునదేమనగా, "మిడుతలు తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరలానిత్తును."

అది ఏమిటి? ఆయన దానిని ఏ విధముగా చేయబోవు చున్నాడు? అది క్రీస్తు బోధకు వ్యతిరేకముగా అంత్య క్రీస్తుగా, వాక్యమునకు బదులు సిద్ధాంతములను అంగీకరించెను. సంస్కర్తల కాలములలో దాని యందు మోసపోయి యుండగా, బైబిలు ఇలా చెప్పు, "అయితే కడవరి దినముల యందు" (ప్రకటన 10:1-7) ఏడవ దూత పలుకు దినములలో దేవుని మర్మము సమాప్తమగును."

మలాకి 4. భూమి మీద యెహోవా నియమించిన మహా దినము రాక మునుపు మీ యొద్దకు ఏలీయాను పంపుదును. కొలిమి కాల్చునట్లు, అతడు పోల్చి వేయును. పిల్లల మనస్సును తండ్రుల తట్టుకు త్రిప్పుచూ, దానిని అపొస్తలుల, పెంతెకోస్తు విశ్వాసమునకు అనగా, మరలా ఇచ్చెదననుచూ చేయబడిన వాగ్దానమునకు త్రిప్పును! అది లేఖనము చెప్పు విధముగా తేటగా ఉన్నది. ఇప్పుడది వాగ్దానము చేయబడినది. మనము చివరి దినముల యందు ఉన్న యెడల, ఏదో కొంత జరుగ వలసి యున్నది. మరియు అది జరుగు చున్నది. దానిని మనము చూచుచున్నాము.

సాతాను త్రిత్వమును గమనించండి. ఆ ఒకే వ్యక్తి ఒకనిలో నుండి మరొకనిగా రూపు దాల్చి వచ్చుచున్నాడు. ఆ విధముగానే ఆ పురుగులు చేసినవి. ఒకదాని నుండి మరొకటి వచ్చినది నిశ్చయముగా! నీకొలాయితు – ఆత్మీయ అంత్య క్రీస్తు. పోపు – అబద్ధపు ప్రవక్త. మృగము – ఆ దయ్యము, తానే రూపు దాల్చినది. దానిని మీ మనస్సునందుంచుకొనుడి. దీనిని మీరు వెంటాడినప్పుడు సవారి చేయు వీరు క్రమముగా అక్కడకు వచ్చుట మీరు చూడగలరు. ఇక్కడ మీ కొరకు ఒక చిత్రమును

# 1
# నీకొలాయితీయ బీజము
## (The Seed of Nicolaitanism)

ప్రకటన **2:16** "అయితే ఈ యొకటి నీలో ఉన్నది, నీకొలాయితుల క్రియలు నీవు ద్వేషించు చున్నావు; నేను కూడ వీటిని ద్వేషించు చున్నాను."

ఇప్పుడు ఈ నీకొలాయితులు ఏమై యున్నారనుటలో రెండు తలంపు లున్నవి. కొందరేమో వీరు మత భ్రష్ట సమూహమునకు చెందిన వారు. వీరి స్థాపకునిగా ఉండిన అంతియొక వాడైన నీకొలాస్ అను అన్యమతస్థుడు ఆ తరువాత యెరూషలేములోని ఏడుగురు పెద్దలలో ఒకనిగా ఉండెను. వారు విగ్రహాల పండుగలు జరుపుకొనుచూ, వారి నడతలో అధిక వ్యభిచారమును కలిగి యుండిరి. వారు బోధించినదేమనగా ఇంద్రియములను క్రమబద్ధము చేయుటకై ఒకడు దానిని గురించి పూర్తిగా అనుభవములో తెలిసి యుండవలసి యున్నదని బోధించిరి. స్వాభావికముగా వారు అలాంటి భ్రష్టత్వమునకు మార్గమిచ్చినందున వారి అసమాన క్రియలు పూర్తియైనవి. ఆ విధముగా వారు పాత నిబంధనలోని ఇద్దరి పేర్లను అలాంటి విపరీత క్రియలకు గుర్తుగా ఉంచిరి. వారు బిలాము మరియు యెజెబెలు అనువారు. బిలాము, ప్రజలను

చెరిపి వారిని జయించెను. ఆ విధముగానే నీకొలాయిస్ అనువాడు చేశాడు. ఈ సమూహము ఎఫెసు నుండి తోలివేయబడినది. వారు అలా బయలు వెడలి పెర్గమములో స్థిరపడిరి.

అయితే ఈ విశ్వాసమును గురించిన సమస్య వాస్తవము కాదు. దానికి ఎలాంటి చరిత్రయు లేదు. అది మంచి ఆచారములో ఉండినది. అటువంటి తలంపును దృష్టిలో చూచినట్లయిన అది ఎఫెసు సంఘ కాలమును పూర్తి చరిత్రగా చేయుచు ఈ నాటి స్థితికి కొనిపోదు. ఇది వాస్తము కాదు. ఎందుకనగా మొదటి సంఘ కాలములో ఏది ప్రారంభమగునో అది చివరి సంఘ కాలము వరకు కొనసాగుచూ దేవునిచే ఆశీర్వదించ బడ వలయును లేక అది ఒక అశుభ్రమైనదిగా అగ్నిగుండములో నాశము చేయబడ వలెను. ఆ విధముగా ఆచారము పూర్తిగా లేఖనమునకు వ్యతిరేకమైనది. ప్రకటన 2:2 గుర్తించుకొనుడి. ఎఫెసు సంఘము దుష్టుని సహించదు. ఆ విధముగా వారిని ఎఫెసు వారు వెలుపల నుంచిరి. లేకున్న వారు సహింపరు అనుటకు అర్థమే లేదు. ఇప్పుడు 6 వ వచనమందు వారు, వారి క్రియలను అస్యహించుకొనిరి అని వ్రాయబడి యున్నది. అందు వలన ఈ నీకొలాయుతులు గుంపు ఆ మొదటి కాలము యొక్క ఒక భాగముగా నిలచిపోయి వారి క్రియలను చేయుచుండిరి. ఆ క్రియలు అస్యహించు కొనబడినవి. కాని ఆ ప్రజలు బలహీనులు కాలేదు. ఆ విధముగా ఎఫెసులో మనము చూచు ఆ బీజములు కొనసాగి ఒక సిద్ధాంతముగా మారి చివరి వరకు వెళ్లి అగ్ని గుండములో పడనున్నవి.

ఈ నీకొలాయితులు ఎవరు? ఆ నీకొలాయితులను పదము రెండు గ్రీకు పదముల నుండి వచ్చు చున్నది. నీకో అనగా జయించుట అని అర్థము. లావోస్ అనగా సంఘము అని అర్థము. నిజమునకు ఆ మొదటి సంఘ కాలములో ఎవరో కొందరు, ఆ సంఘ అధికారమును జయించు చున్నారు. సంఘ అధికారము జయించబడినప్పుడు అక్కడ వేరొక అధికారము కొనసాగవలసి యున్నది.



నైసీన్ ఆలోచన సభలో వారు చేసినది అదియే మెతడిస్టులోను వారు దానినే చేశారు. ప్రెస్బిటేరియను, క్రీస్తు సంఘము, మిగిలినవన్నియు దానినే చేశారు. ఏ మానవుడైనను మరెవరైనను, దేవుడతనికి దేనిని బయలుపరచునో అతడు ఆ విధముగా బోధించబద్ధ వాడై యున్నాడు. వారి సిద్ధాంతములు అది అలాగే ఉండునని చెప్పునున్నది. లేకున్న వారు నిన్ను వెలుపలకు త్రోసివేయుదురు. నాకు చెప్ప వద్దు. నేను అక్కడ ఉంటిని, అది నాకు తెలియును. అది నిజమునకు ఆ విధముగానే జరిగినది. అందువలన ఆ కార్యమంతయు శపించబడినది.

ఆ దూత చెప్పిన దానిలో ఆశ్చర్యమేమి లేదు. "నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తింప కుండునట్లును, దానిని విడచి రండి." (ప్రకటన 18:4). ఎందుకనగా ఆమె శపించబడినది. ఆమెపై ఉన్న దేవుని ఉగ్రత యొక్క శాపముతో ఆమె బాధపడవలసి యున్నది. ఎందుకనగా ఆమె తన శీలమును, హక్కును అమ్మివేసినది. ఓ! మై! అయితే జ్ఞాపకముంచుకొనుడి. ఈ స్థితినంతటిని చూచిన వాడై దేవుడు యోవేలు 2:25 లో వాగ్దానము చేసి యున్నాడు. (మీరు వ్రాసికొనదలచిన యెడల వ్రాసికొన వచ్చును) కడవరి దినములలో ఆయన చెప్పునప్పుడు, (". . . నా మహా సైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరల ఇత్తును.") "గొంగళి పురుగులు విడిచిన దానిని మిడుతలు తినివేసి యున్నవి. పసర పురుగులు విడిచిన దానిని చీడ పురుగులు తినివేసి యున్నవి." ఆ విధముగా పురుగు వెంబడి పురుగు వచ్చి ఆ సంఘమును తినివేసినవి. చివరకు కాండము మాత్రము మిగులునంత వరకు అవి తినివేసినవి.

గమనించండి. రోమా విడిచిన దానిని, లూథరునులు తినివేశారు. లూథరునులు విడిచిన దానిని, మెతడిస్టులు తిని వేశారు. మెథడిస్టులు విడిచిన దానిని, పెంతెకోస్తులు కాండము మాత్రము మిగులునట్లు తినివేశారు. అది ఏమిటో మీకు తెలియునా? అక్కడున్న పురుగులను తీసికొనుడి. ఆ గొంగళి పురుగులు, మిడుతలు మొదలగునవి, వాటిని గ్రంథములో చూచినప్పుడు, అది ఒక్క పురుగేనని తెలిసికొనవచ్చును, ఒక్క పురుగు ఆ నాలుగు రకములుగా మారినది.

కాలములలో వచ్చుటను వధువుగా చేయబడు చున్నది. గమనించండి. ఆమె తన జన్మ హక్కును పోగొట్టు కొనినది. చూడండి. ఆమె భర్త ఆమెను చేరుటకు ముందే, పెండ్లి జరుగుటకు ముందే, ఆమె తన శీలమును పోగొట్టుకొన్నది.

అక్కడ ఆమె చెప్పినది మీకు జ్ఞాపకము ఉండ వచ్చు. "నేను రాణి వలె కూర్చొందును, నాకు కావలసినది ఏదియూ లేదు." అని లవొదికయ సంఘములో చెప్పుచున్నది. "నేను గొప్పదానను వ్యాపారములో అధిక సరకులు నాకున్నవి. ఓ, ప్రపంచమంతయు నా వైపు చూచుచున్నది. నేను ఆ గొప్ప పరిశుద్ధ సంఘముగా ఉన్నాను. మేము ఈ విధముగా ఎంతగానో గొప్పగా ఉన్నాము." అని ఆ సంఘ కాలమంతటిలో చెప్పుచున్నది. అయితే ఆయన చెప్పునదేమనగా, "నీవు దౌర్భాగ్యుడవును, దిక్కుమాలిన వాడవును, దరిద్రుడవును, గ్రుడ్డివాడవును, దిగంబరుడవై యున్నానని యెరుగక యున్నావు" అని చెప్పుచున్నాడు. ఆ స్థితి ఆ విధముగా ఉన్నది.

ఇప్పుడు కడవరి దినముల యందు ఆ స్థితి అలా ఉండునని పరిశుద్ధాత్మ చెప్పిన యెడల అది అలాగే ఉండును! దాని దగ్గరకు చేరుటకు వీలు లేదు. అది అలాగే యుండును.

ఇప్పుడు గమనించండి. అక్కడ గతములో ఆమె తన జన్మ హక్కును అమ్ముకొనినప్పుడు, అది ఆమె యొక్క వాక్యపు శీల హక్కును అమ్ముకొనినప్పుడు ఆమె ఏమి చేసినది? హవ్వ దానిని చేసినప్పుడు, ఆమె సృష్టిని పోగొట్టుకున్నది. ఆమె సమస్త సృష్టి పడిపోయినది. ఇప్పుడు గమనించండి. సంఘము ఆ కార్యము చేసినప్పుడు, అనగా వాక్యమునకు, ఆత్మకు బదులుగా సిద్ధాంతములను అంగీకరించినప్పుడు, అది సమస్త విధానమునకు శాపమైనది. ప్రతి సంస్థ యొక్క విధానము, దానిచే శపించబడి పడిపోయినది. ఎందుకనగా మరో మార్గము లేదు.

దేనినైనను గుర్తించుటకు మనుష్యుల గుంపును కూర్చుకొనిన యెడల, దానిలో ఒకడు ఒక విధముగాను, మరొకడు మరొక విధముగాను పోవుచుండును. ఆ స్థితి ఆ కార్యమంతటికిని, గలిబిలి చేయును. అది ఆ విధముగా కలగూరగంపగా ఏర్పడినప్పుడు దానిని మాత్రమే మీరు పొందగలరు.



ఆ సంఘములో జరుగు చుండు దేనిని దేవుడు అసహ్యించుకొనెనో, అప్పుడు ఏమి జరుగుచుండినదో, ఈనాడును అదియే జరుగుచున్నది. ఆ విధముగా "నీకొలాయితులు" అది ఆ పదము. దాని భావము ఖచ్చితముగా ఉన్నది. ఆ ప్రజలు ఏదో ఒక విధముగా దేవుని వాక్యమునకు విరోధమైన మార్గమందు నడుపబడిరి.

మనము వెళ్లుచున్న దాని నిజ భావనను పొందుటకు, రానున్నవి మీ మనస్సునందుంచుకొనునట్లు మిమ్ములను జాగ్రత్త చేయవలసి యున్నది. అదేమనగా మతము (మీరు ఇష్టపడిన ఆత్మీయ కార్యములను రెండు భాగములుగా సిద్ధపరచబడినను అవి ఒకదానికొకటి వ్యతిరేకముగా నలుపు మరియు తెలుపు వలె ఉన్నది. మతము మరియు ఆత్మ ప్రపంచము ఈ రెండు వృక్షములను చేసినవి. ఆ రెండింటి వేర్లు ఏదెనులో ఉండినవి. ఆ రెండును అనగా జీవ వృక్షమును మరియు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును ఆ ఏదెను మధ్య ఉండినవి. ఆ రెండింటి కొమ్మలును ఒకదాని నొకటి పెనవేసికొని యున్నవనుటలో సందేహము లేదు. ఆ ఎఫెసు సంఘము కూడ ఆ విధముగానే విరుద్ధముగా ఉండినది. సంఘము మంచి, చెడ్డల కలయికగా ఉండినది. ఆ రెండు ద్రాక్షవల్లిలును సంఘముగా ఏర్పడినవి. అవి గోధుమలు మరియు గురుగుల వలె ఉండి ఒకదాని ప్రక్క ఒకటి ఎదుగుచూ వచ్చినవి. అయితే వాటిలో ఒకటి సత్యమైనది. రెండవది అసత్యమైనది. ఇప్పుడు దేవుడు ఒక్కొక్క దానితో మాట్లాడుచూ, ఒక్కొక్క దాని గురించియు మాట్లాడు చున్నారు. వాటిని సంఘమని పిలచు చున్నాడు. కేవలము ఎన్నుకొనబడినది మాత్రము నిజమైన ఆత్మ ఏదని తెలిసికొనును. ఒక్క ఎన్నుకొనబడినది మాత్రము మోసపోదు. మత్తయి 24:24 "అబద్ధపు క్రీస్తులును, అబద్ధపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహత్కార్యములను కనబరచెదరు." అందువలన ఆ ప్రారంభ సంఘమందు (పెంతెకోస్తు నుండి కొంత కాలమునకు) ఆ అబద్ధ ద్రాక్షవల్లి తనంత తానుగా నిజ ద్రాక్షవల్లితో పెనవేసికొనినది. అప్పుడే మనమీ నీకోలాయితుల క్రియలను కనుగొన్నాము. దేవుడు దానిని

నాశనము చేయు వరకు ఆ ఆత్మ నిజ ద్రాక్షవల్లితో పోరాడు చుండుటను మనము కనుగొన గలము. ఇప్పుడు మీరు దానిని తెలిసికొన్నారా?

మంచిది. ఇప్పుడు ఆ సంఘ ఆత్మీయ వాతావరణమేమిటి? అది దాని తొలి ప్రేమను విడిచిపెట్టినది. దేవుని వాక్యము పట్ల తొలిప్రేమను విడిచినందున మొదటి దానిలో నుండి అనగా పెంతెకోస్తులో నుండి అది ఏ విధముగా పడిపోయినదో మనకు ప్రత్యక్షపరచబడినది. సాధారణ ఆంగ్ల భాషలో ( లేక తెలుగులో) దాని భావమేమనగా ఈ సంఘము పరిశుద్ధాత్మ నడుపుదల నుండి పూర్తిగా దూరమై పోయిన ఆపదలో ఉన్నది. ఆత్మ యొక్క నడుపుదల తప్పిపోయినది. ఇది ఖచ్చితముగా మోషే ఈజిప్టు నుండి ఇశ్రాయేలును వెలుపలకు తెచ్చిన తరువాత జరిగినట్లే ఉన్నది. అగ్ని స్తంభము ద్వారా వారిని నడిపించవలయుననునది దేవుని మార్గమై యున్నది. ప్రవచనములతోను, సూచక క్రియలతోను, మహత్కార్యములతోను దేవుడు చేయు ఆశ్చర్యములతోను వారిని నడిపించుట దేవుని మార్గమై యున్నది. ఇవన్నియు, దేవునిచే ఎన్నుకొనబడి, దేవుని అభిషేకము పొంది, దేవుని సాధనముగా ఉండి, దేవునిచే పంపబడిన మనిషి ద్వారా జరుగవలసి యున్నది. ఇదంతయు పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడును. వారు దానిని ఎదిరించి ఒక జత చట్టములను సిద్ధాంతములన్ను కోరి వాటితో వెళ్లదలచిరి. ఆ తరువాత వారొక రాజును కోరారు. ఆ తరువాత ఈ ప్రపంచము వలె ఉండుటకు ఇష్టపడి మత భ్రష్టత్వములోనికి పూర్తిగా మరుగై పోయారు. ఆ విధముగానే ఆ మొదటి సంఘ కాలము ప్రారంభమైనది. అది ఆ విధముగా చెడిపోతు, చెడిపోతు, పరిశుద్ధాత్మ పూర్తిగా నిరాకరించబడునంత వరకు వెళ్లినది. దేవుడు ఆ ప్రజలను నాశనము చేయును.

మొదటి సంఘములో అది ఏ విధముగా ప్రారంభమైనదో చూచారు. అవి క్రియలుగా పిలువబడినవి. ఆ తరువాత అది సిద్ధాంతమైనది. ఆ తరువాత అది స్థిరమై పోయినది. అది త్రిప్పలేని మార్గమై పోయినది. చివరకు అది ఆధిక్యతకు వచ్చుట ద్వారా దేవుని నెట్టి వేసినది. ఓ. అదెంత కొద్దిగా, నెమ్మదిగా ప్రారంభమైనది. అది ఎంతో



ఫలితముగా, ఆమె వాక్యమును విడచి కొంత ఆలోచించినందున ఆమె పడి పోయినది. నీవిలా చెప్ప వచ్చు. "ఆ స్త్రీని గురించి ఏమున్నది? ఆ విధముగా నీవెందుకు మాట్లాడ వలయును? ఆ కొద్ది వాటిని నీవు ఎరిగి యున్నావు. ఆ ప్రారంభ సాక్షము వలన వ్యత్యాసమేమున్నది?" అక్కడ ఏదో కొంత దానిని గురించి వివర మున్నది! అది సకాలములో చేయవలసి యున్నది! దానిని గురించి ఏడు సంఘ కాలముల ద్వారా మనము కొంత అధిగమించాము. అయితే ఇప్పుడు దేవుడు మాట్లాడు సమయము వచ్చినది. ఆయన దాని మాట్లాడుట మాత్రము కాదు గాని, దానిని చూపించుచూ, నిరూపించి, ఋజువు పరచెను. అది నిజము. ఆయన దానిని చేయకున్న అది దేవునిది కాదు. అది నిజము. దేవుడు తన వాక్యము వెనుక నిలచును. ఇప్పుడు గమనించండి. శారీరిక స్త్రీ శారీరిక మరణమునకు కారణమైనది. ఎందుకనగా తనను జ్ఞానవంతురాలినిగా చేసికొనుటకు గాను ఆమె ఆలోచించుటకు లోబడినది. వాక్యము వెనుక నిలచుటకు బదులు తనను జ్ఞానవంతురాలినిగా చేసికొనుటకు ఇష్టపడినది. దేవుడు ఆమెను చేయమని చెప్పిన దాని నుండి తప్పి పోయినది. ఆమె జ్ఞానమును కోరి, అతి తెలివిగా ఉండగోరి, ఆలోచించుటకు లోబడినది. అప్పుడు ఆమె మానవాళినంతటిని కోల్పోయినది.!

ఇప్పుడ, ఈ సమయములో ఆత్మీయ స్త్రీ, క్రీస్తు యొక్క వధువు, పెంతెకోస్తు దినమున ఆ మొదటి అపోస్తలుల సంఘములో ప్రారంభమైన వధువు, నైసియా సభలో అదే విధముగా తనను పోగొట్టుకొన్నది. సహో॥ లీ, అది నిజమని మీరు యెరిగియున్నారు. నైసీన్ ఆలోచన సభలో తన ఆత్మీయ జన్మ హక్కును "కాన్ స్టాన్ టైన్" రాజు యొక్క గొప్ప సంఘములకు మార్చుకొన్నది. అతడు అక్కడ బహుకరించిన కార్యములను గైకొన్నది. రోమను సిద్ధాంతమునకు ఆమె తన జన్మ హక్కును అమ్ము కొన్నది. అది కాథలిక్కులు వినుటకు కఠినమే గాని ప్రొటెస్టెంట్లు కూడా ఆ కార్యమునే చేశారు! వారు ఈ బైబిలులో దాని (రోమను) కుమార్తెగా గుర్తించబడి యున్నది. ఆ మహా వేశ్య యొక్క వ్యభిచారిణులైన కుమార్తెలు, అది ఖచ్చితముగా నిజమై యున్నది! వారిలో ప్రతి ఒక్కరు ఆ విధముగా ఉన్నారు. క్షమాపణ అనునది లేదు. అయితే అక్కడు నుండి కొద్ది శేషము ఎప్పుడూ వెలుపలకు వచ్చుచున్నది. కాల

హవ్వతో జీవించుటకు ముందే, సాతాను అతనిని జయించినది. అది నిజము. వధువు వృక్షమును నేను ప్రసంగించినప్పుడు మీరు విన్నారు. (అక్కడ అది బోధించబడినది. చూచారా). మంచిది.

ఇప్పుడు గమనించండి. అక్కడ హవ్వ ఆలోచించుట ద్వారా పడిపోయినది. సాతాను ఆలోచించుటకు ప్రయత్నించాడు. అయితే ఆమె ఇలా చెప్పినది, "దేవుడు ఆ మంచి చెడ్డల వృక్ష ఫలములను తినకూడదని చెప్పెను.

అప్పుడతడు (సాతాను), "ఓ, ఇది తెలియునా, ప్రభువు నిశ్చయముగా అలా చెప్పలేదు. నీవు జ్ఞానము కలిగి యుండవలసి యున్నది. నీవు కొంత (క్రొత్త కార్యములను) తెలిసికొనవలసి యున్నది. ఎందుకు, నీవు ఒక మూగ బిడ్డవు తప్ప మరేమి కాదు. నీవు కొంత తెలిసికొనవలసి యున్నది." అని చెప్పెను. అది సాతాను కాదా! అది ఈనాటి ఆధునిక కార్యములు కావా! "ఓ, వారు పరిశుద్ధాత్మతో పోర్లాడు వారిగా ఉన్నారు. వారిని గమనించకుడి." అవి ఈనాటి ఆధునిక సంఘములు చెప్పు చున్నవి.

ఇప్పుడు ఆ ప్రకృతి సంబంధమైన మానవ జాతి యొక్క మొదటి వధువు, ఆమె భర్త ఆమె యొద్దకు రాక ముందే, ఆమెను దేవుడు తన వాక్యముతో దృఢపరచిన తరువాత సాతాను యొక్క అబద్ధమును విని కృప నుండి పడిపోయినది. ఆమె వాక్యము వెనుక నిలచి యుంటే ఆమె పడిపోయి ఉండదు. అది ప్రకృతి సంబంధ మైనది. ఆ శారీరిక స్త్రీని గమనించండి. ఆ శాపమేమిటి? నిజమైన శాపము దేవుని వాక్యము వెనుక నుండి వెలుపలకు వచ్చుటయే.

ఇప్పుడు జ్ఞాపకముంచుకొనుడి. ఆమె (దేవుని వాక్యమును) 98% వరకు నమ్మినది. అయితే ఒక్క కార్యమును మాత్రము విడచిపెట్టినది. ఆమె దానిలోని అధిక భాగమును నమ్మినది. ఓ, నిశ్చయముగా నమ్మినది! దీనిని ఆమె చెప్పినది. సాతాను కూడా అది నిజమేనని ఒప్పుకొన్నది. అయితే ఏ ఒక్క మూలనైనను అతడు నిన్ను పొందగలిగితే వానికి అంతే చాలు. నీవు చేయ తలచినదంతయు ఆ గురిని కొంత త్రిప్పినట్లయిన, ఆ గురి తప్పిపోవును. అంతే. ఆమె దానినెంతగానో నమ్మినది అయినను దానిని తప్పిపోయినది.



మంచిగా కనిపించినది. అది ఎంతో స్పష్టముగా ఉండినది. ఆ విధముగా దానిని చేపట్టి నాస్తికము వలె సమస్తమును చలనము లేని స్థితికి తెచ్చి సంఘములో ఉన్న సమస్త ఆత్మీయతను చంపివేసినది. ఓ! ఆ అబద్ధ ద్రాక్షవల్లి తంత్రముతో కూడినది. నిన్ను చేపట్టు వరకు అది ఒక వెలుగు దూతగా ఉండును. ఇప్పుడు నేను నడుపుదల యందు విశ్వసించు చున్నానని చెప్పుటకు ఇష్టపడు చున్నాను. అయితే మానవ నడుపుదల యందు నమ్మిక యుంచడము లేదు గాని, వాక్యము ద్వారా వచ్చు పరిశుద్ధాత్మ నడుపుదల యందు నమ్మిక యుంచుచున్నాను. ఆత్మ వరములను పొందిన వారిని దేవుడు సంఘమందుంచి యున్నాడని నేను నమ్ముచున్నాను. వారు సంఘమును క్రమములో ఉంచుదురు. నేను దానిని నమ్ముచున్నాను. సంఘము పై మనుష్యులు ఆధిపత్యము చేయుదురని నమ్ముచున్నాను. అయితే ఆ ఆధిపత్యము వాక్యము ద్వారా మాత్రమే జరుగ వలెను. అందువలన కేవలము పరిపాలించునది మనుష్యులు కాదు గాని దేవుని ఆత్మయే. ఎందుకనగా వాక్యము, ఆత్మయు ఏకమై యున్నారు. హెబ్రి 13:7 "మీకు దేవుని వాక్యమును బోధించి, మీ పైని నాయకులుగా ఉన్న వారిని జ్ఞాపకము చేసికొని వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు వారి విశ్వాసమును అనుసరించుడి."

అయితే అక్కడ ఏమి జరిగినదో చూడుడి. ఆ కారు ద్రాక్షవల్లి వారిని చేపట్టి మానవ నాయకత్వము సరియేనని బోధించు చున్నది. మరియు సంఘము పరిపాలింప బడవలయునని బోధించినది. ప్రజలపై అధికారమును బోధించినది. అయితే వారు దేవుని మార్గములో దానిని చేయుటకు బదులు కేవలము అధికారమును మాత్రము తీసికొని ఆత్మీయ శక్తి తమ చేతులలో ఉంచుకొని దేవునికిని, ప్రజలకును మధ్య నిలచు ఒక పరిశుద్ధ యాజకత్వముతో వెలుపలకు వచ్చారు. ఆ విధముగా వారు ఆ పూర్వపు అహరోను విధానమునకు వెళ్లిరి. వారు ఆయన మధ్యవర్తిత్వమును నిరాకరించినందున అంత్య క్రీస్తుగా వచ్చి వారి స్వంత విధానములతో వారిని మోసపరచుకొనిరి. దేవుడు దానిని అసహ్యించుకొనెను. ఆ ఎఫెసీయులు దానిని అసహ్యించుకొనిరి. నిజ విశ్వాసి

ఎవరైనను దానిని సహింపరు. కాలములలో జరిగిన దానిని చూడకుండునట్లు మనము గ్రుడ్డి వారిమైతిమి. ఇప్పుడు అది అంత కంటే చెడినదై యున్నది. అది ఏమనగా, అది సంస్థయై యున్నది. (Organization) అది ప్రజలను వేరుపరచినది. దేవుని ప్రజలు ఏకమై యుండ వలసి యున్నది. ఒక్క ఆత్మ ద్వారా, వారందరు ఒక్క శరీరములో బాప్తిస్మము పొందిరి. ప్రతి ఒక్కరు పరిశుద్ధాత్మ ద్వారా నడువలసి యున్నది. ప్రతి ఒక్కరు దేవుని ఆరాధించుటలో కలసికొనవలసి యున్నది. అయితే మనుష్యులు ప్రాధాన్యత కోరారు. అందువలన వారు అధికారమును పొంది, బిషప్‌లు ప్రధాన బిషప్పులుగా మారారు. బిరుదలను వహించుట ద్వారా దేవుని వాక్యమును గడచి వెళ్లి వారి స్వంత సిద్ధాంతములను బోధించిరి. ప్రజలు వారికి లోబడునట్లు చేసికొనిరి, వారి ఆరాధన పెంతెకోస్తు తరువాత ఉండినదిగా కాకపోయినది. ఈ క్రియలు అపోస్తలుల ప్రారంభములో ఉండినవి. అపోస్తలుల తరువాత సంఘ సభ్యుడిగా వచ్చుట సులభమైన మెట్టుగా మారిపోయినది. రక్షించు కృపకు భావనగా సంఘ సభ్యత్వము ఉండి పోయినది. వాక్యము ఒక సిద్ధాంతమునకు తగ్గించబడినది. అంత్య క్రీస్తు తన ఆత్మ చేత సంఘముపై ఆధిపత్యము కొనసాగించెను.

ఈనాటి స్థితిని చూడండి. మీరు అపొ॥ కార్య 2:4 చదివినట్లయిన వారిలో కొందరు చేసిన విధానమును ఈ విధముగా చదువగలము." అందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్య భాషలతో (వెవ్వేరు దేశ భాషలలో) మాటలాడసాగిరి అని వ్రాయబడి ఉన్నది గాని ఇప్పుడు అది ఏవిధముగా చెప్పబడుచున్నదనగా, పెంతెకోస్తు దినము పూర్తిగా వచ్చి నప్పుడు అక్కడకు ఒక యాజకుడు వచ్చి, చిన్న అప్పడములాంటి దానిని తెచ్చి "మీ నాలుకను చూపుడి." అని చెప్పుచూ, ఆ నాలుకపై ఆ తెల్లటి అప్పడమును ఉంచుచు, ఆ ద్రాక్ష రసమునంతటిని తానే త్రాగుచూ, "ఇప్పుడు మీరు పరిశుద్ధాత్మను పొందితిరి" అని చెప్పెను అని చెప్పుచున్నారు. ఎంత విపరీతము? అది ఖచ్చితముగా ఆ నీకొలాయితులు వచ్చి చేసినదిగా ఉన్నది. "దేవుని వాక్యమేమి



మొదటిగా జరుగునదేమనగా అతడలా చేసినప్పుడు, అతని అనుకూలమైన కార్యములను ముందుంచును. అప్పుడు నీవేమి మాట్లాడలేవు. అక్కడ సహో॥ జాన్ డో అక్కడ దాని వెనుక ఉన్నాడు. అతడు ఆ సంఘమునకు ఆర్థిక సహాయము చేయువాడై యున్నాడు. ఆ తరువాత సెమినెరి నుండి ఒక విద్యావంతుడు అక్కడకు వచ్చును. అతనికి దేవుడెంత తెలియునో ఈజిప్టు రాత్రి కథలును అంత ఎక్కువగా తెలియును. అటువంటి వాడు అక్కడకు వచ్చును. ఆ ధనికుని అతడు సంతోషపరచును. ఎందు కనగా అతడు ప్రతిసారి ఒక క్రొత్త కారును అతనికి కొని ఇచ్చును. అతడు ఆ కారులో వెళ్లి అది, ఇది కొనుచుండును. ఆ విధముగా ఇది ప్రారంభమైనది. అది నిజము.

జ్ఞానమును చక్కదనమును గమనించుడి. వారు ఇలా చెప్పుదురు. అదొక్కటే తలంపు కాదు. మన స్త్రీలు ఎలా ఉండినను, వారు ఎలా దుస్తులు ధరించినను వారి తల వెంట్రుకలు ఎలా ఉన్నను ఏమున్నది? అయితే బైబిలు అది వేరొక భావ మున్నదని చెప్పుచున్నది. వందల మంది ప్రజల వెనుక ఆ ఒక్క దానిని గ్రోనుము. అది ఎంతో వ్యత్యాసమును చేయును. అది వ్యత్యాసమగునని దేవుడు చెప్పెను. అందు వలన, అది వేరైన కార్యమే. అయితే, మీరు చూడండి, వారు దానిని ప్రారంభించారు. (వారి ట్రస్టు బోర్డు, డీకనులు, ప్రతి ఒక్కరు) మొదటిసారిగా బోధకుడు లోపలకు వచ్చును లేక వెళ్లిపోవును. అంతే. చూడండి. ప్రజలే దానికి తమ ఓటు వేయుచున్నారు.

మంచిది. ఇప్పుడు గమనించండి. ఆత్మ కదలుటకు ప్రారంభమైనది. సంఘములు అనేకులైన గొప్ప వారిని కలిగి అధిక ధనముతో, అధికమైన కార్యములతో ప్రారంభమై, వారికి చెవి యొగ్గినందు వలన వాటిలో పడిపోయినది. అది దయ్యము యొక్క అపరిపక్వతగా ఉన్నది. ఆ కార్యమునే హవ్వ ఏదెను తోటలో చేసినది. ఇప్పుడు దానిని మీరు విన్నారు. అది నిజము.

ప్రకృతి సంబంధమైన స్త్రీని చూడుడి. ఆమె ఆదాము భార్యగా ఉన్నది. ఆదాము ఆమెను భార్యగా చేర్చుకొనుట ముందే దేవుని వాక్యమునకు వ్యతిరేకమైన సాతాను కార్యమును ఆలోచించుట ద్వారా పడిపోయినది. ఆదాము తన భార్యగా

ప్రభువని ఒప్పుకొనునట్లు, భూమి మీదను పాతాళమందును ఆయన ప్రభువని ఒప్పుకొను పేరు ఆయనకు ఇవ్వబడినది. పాతాళము దానికి తలవొగ్గును. ప్రతిదీ దానికి తలవొగ్గవలసి యున్నది. చూడండి. అయితే మొదటిగా అది వినయతగా ఉన్నది. ఆ తరువాత అది గొప్పదైనది. దేవుడు హెచ్చింపబడు గాక. తనను తగ్గించుకొనిన వానిని దేవుడు హెచ్చించును.

ఇప్పుడు దీనిని గమనించాము. ''నీకో'' జ్ఞానమును కోరు ఆత్మ – చక్కనైనది. హవ్వలో ఉండినట్లే అది ఆలోచించునదిగా ఉన్నది. దేవుని మాటకు వ్యతిరేకముగా జ్ఞానముతో ఆలోచించుట; సంఘము దాని కొరకు పడిపోయినది. అది ఏమిటి? ఇక్కడ మనము సంఘమును తీసికొందము. మన వలె ఒక గుంపు ప్రజలను తీసికొందము. (ఆత్మచే నింపబడక పోయిన యెడల) ఇప్పుడు మన పట్టణ మేయరును గురించి నాకేమి లేదు. ఆయన ఎవరో నాకు తెలియదు. మిస్టర్. బోటోర్ఫ్. ఆయన ఇంకనూ మేయరుగా ఉన్నాడా? మిస్టర్ బోటోర్ఫ్ నాకొక మంచి స్నేహితుడు. అయితే ప్రస్తుత మేయరును గురించి చెప్పుచున్నాను. పోలీసులు, మార్షల్స్ అందరు ఆయనతో వచ్చెదరు. మొదటిగా ఏమి జరుగునో మీకు తెలియునా? వారు ఏదైనను చిన్న తలంపును కలిగియున్న యెడల బోర్డు వారితో మాట్లాడెదరు. ఇక్కడున్న ప్రజలందరు చేరి, ''అదేమిటో మీకు తెలియునా? అది ఒక రకముగా ఉన్నది.'' అని చెప్పు కొందరు. నీవు ఆత్మతో నింపబడక పోయిన యెడల, ఒక నిజ ఆత్మీయ మనిషి ఈ బలి పీఠమునకు వెనుక నిలువక పోయిన యెడల, మొదటిగా నీవు వారికి సేవ చేయుదువు. ఈ తరములో కాకున్నను, రానున్న తరములో అది జరుగును.

ఆ విధముగానే అది ప్రారంభమైనది. ఎందుకు? ''ఇటు చూడుము. అది ఆలోచించదగినది'' అని చెప్పెదరు. నీవు దానిని విందువు. ఒక మనిషి లోపలకు వచ్చి, ఈ సంఘము చాలా చిన్నది, మనమొక పెద్ద సంఘమును నిర్మింతుము. ఎక్కువ విలువ గల ఒక దానిని అక్కడ నిర్మింతును. అర్థ మిలియను (5 లక్షలు) డాలర్లు ఖర్చగును. ఈ సంగతికి (రేడియోలో) వెలువరింతును.'' అని చెప్పును. అలా వారు చేసినప్పుడు వారు వేరునందు గొడ్డలిని కలిగి యుందురు. పదిలో తొమ్మిది భాగములు అలా వున్నవి. వారిలో ఒకరు దయగలిగి యుందురని మీకు తెలియును.



చెప్పుచున్నదో దానిని గురించి చింతించరు, వారు దానిని గ్రహించ లేరు. దానిని మేము మీకు వ్యాఖ్యానించవలసి యున్నది. దానితో పాటు బైబిలు పూర్తిగా ముగించినది కాదు. అది కాలములతో మీరు చూడ వలసి యున్నది. ఆ మార్పులేవో మేము మీకు చెప్పెదము.'' అని వారు చెప్పుచున్నారు. దేవుని వాక్యమునకు అది ఎంత వ్యతిరేకముగా ఉన్నది. ఆ వాక్యము ఖచ్చితముగా చెప్పునదేమనగా, ''దేవుడు సత్యవంతుడును, ప్రతి మానవుడు ఒక అబద్ధికునిగా ఉన్నాడు.'' సత్యముతో పోరాటము వచ్చినప్పుడెల్ల అది ఆ విధముగానే యున్నది. భూమ్యాకాశములు గతించును గాని దేవుని ఒక్క మాట కూడ తప్పిపోదు. కావున వారికి ఆ స్థితి లేకున్నను తమ్మును అధికముగా హెచ్చించుకొను వారిచే ప్రజలు నడిపించబడిరి. వారు క్రీస్తు ప్రతినిధులుగా వారిని చెప్పుకొనిరి. అయితే వారు అంత్య క్రీస్తుగా ఉన్నారు.

ఇక్కడ మరియొక దుఃఖ గాథ ఒకటున్నది. అది నీటి బాప్తిస్మము యొక్క గాథగా ఉన్నది. యేసు యొక్క దినములందును, పెంతెకోస్తు తరువాతను, వారు నీటిలో ముంచబడిరి. ఎవ్వరూ దానిని కాదన లేరు. విద్యావంతులు చెప్పునదేమనగా నీటి కొరత వల్లను అనేక స్థలములలో చిన్న చిన్న నీటి కొలనులు కనుగొనుట సులభమైనందున వారిపై నీటిని పోయుదుము అని చెప్పెదరు. వారు వారిపై నీరు పోయుచూ, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో ఆ విధముగా చేయుదురు. ఆ బిరుదులు నిజమైన నామముల వలె (పేర్ల వలె) తలంచుచు, ఒక్క దేవునికి బదులుగా ముగ్గురు దేవుళ్లు ఉన్నట్లు ఆ కార్యములను చేయుదురు. అయితే ఆ సంస్థలలోనే ఉండి, ప్రభువైన యేసు క్రీస్తు నామములో ముంచడ బాప్తిస్మమును ప్రకటించ ప్రయత్నించుము. అప్పుడు నీవు వెలుపలకు నెట్టి వేయబడుదువు. నీవు అక్కడ ఉండిన దేవునిచే నడిపించబడలేవు.

ఇప్పుడు అపొ॥ పౌలు ఒక ప్రవక్తగా, పరిశుద్ధాత్మచే బోధింపబడిన వాడుగా ఉన్నాడు. అపొ. పౌలు ప్రభువైన యేసు క్రీస్తు నామమందు బాప్తిస్మమిచ్చుచు, మరెవరైనను వేరు విధముగా బోధించిన అతడు శాపగ్రస్తుడు అని సెలవిచ్చు చున్నాడు.

అయితే ఇప్పుడు మనము మేలుకొని చూడవలసిన కాలముగా ఉన్నది. అదేమనగా, ప్రస్తుతము సంఘము పరిశుద్ధాత్మచే నడిపించబడలేదు గాని, నీకొలాయితీలతో నడిపించబడుచున్నది. అపొ॥ కార్య. 20 :27-30 ''దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు. దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కానికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలో బయలు దేరుదురు.''

ఆ స్థితి వచ్చుట పౌలు చూచాడు. అయితే ఈ మోసపుచ్చు యాజకత్వము వచ్చుచు, దాని తప్పుడు సిద్ధాంతములను గైకొనునని పౌలు హెచ్చరించాడు. ప్రజలను పరిశుద్ధాత్మ పరిచర్యలోని ఏ భాగమునైనను మినహాయించు విధముగా ఒక ఆరాధన మార్గమును అమలుపరచెదరని ఆయన ఎరిగి యున్నాడు. ఈ దినమునను మేము ఆత్మ యందు పూర్తిగా స్వతంత్రలము అని చెప్పుకొను వారిలోను సంఘ అధికార స్వాతంత్రులము అని చెప్పుకొను వారిలోను సంఘ అధికార స్వాతంత్ర్యము అధికముగా లేదు. అయితే కొద్దిమంది ఉపదేశకులు ఆత్మీయ అనుభూతితో బోధించు చుండగా, ఆ మంద మౌనముగా కూర్చొని గ్రహించుటకు ప్రయత్నించు చున్నది. ''సమస్తమును సమకూడినప్పుడు, అందరును పరిశుద్ధాత్మచే నడిపింపబడుదురని, అందరు ఆత్మీయ ఆరాధనలో పాలు పొందుదురని అపొ॥ పౌలు దూరము నుండి వేసిన కేకగా ఉన్నది.

సంఘ పాలన లేఖనముల నుండి గాని, చరిత్ర నుండి గాని ఈ పాఠములను నేర్చుకొన లేదు. దేవుడు తన పరిశుద్ధాత్మ దర్శనమును ఇచ్చు ప్రతిసారి ప్రజలు విడుదల పొంది, ఆ తరువాత వారు దేని నుండి వచ్చారో దానితోనే బంధింపబడు చున్నారు. లూథరు కాథలిజము నుండి వెలుపలకు వచ్చినప్పుడు ప్రజలు కొంత



కొట్టుచూ, కేకలు వేయుచుండగా, అవమానకరముగా కనబడుచుండగా (వారు పెంతెకోస్తు దినమున చేసినట్లే) త్రాగుబోతుల వలె కనబడుచుండగా, ఆత్మలో తడబడుచుండగా, వారి కార్యముల నుండి వేరుపడుటకు కోరారు. అటువంటిది వారికేదియు అక్కరలేదు. వారు త్రాగియున్నారని చెప్పారు.

అప్పుడు ఆ పేరుగాంచిన వారు (దీనిని జాగ్రత్తగా గమనించుడి. తప్పి పోవద్దు! అది విపరీతముగా మీకు తోచవచ్చు. అయితే అది సత్యమై యున్నది.) ఆ పలుకుబడి గల వారు లోపలకు ప్రవేశించినప్పుడు వారు దానికి నిలువలేక పోయారు.

దేవుని గొప్పగా చేసినదేమనగా, ఆయన గొప్ప వాడైనను, క్రిందికి తనను దించుకొనెను. (క్రిందికి దిగి వచ్చాడు) అది ఆయనను గొప్పగా చేసినది. మరొక గొప్పది ఏదీ లేదు. ఆయన అతి తక్కువకు తనను వంచుకొనెను. ఎటువంటి తక్కువ వాడైనను వంగు స్థితికి ఆయన దిగి వచ్చాడు. ఆయన పరలోక రాజుగా ఉన్నాడు. అయినను ఆయన భూమి పైన అతి తక్కువ పట్టణమైన యెరికోకు దిగి వచ్చాడు. ఆయన ఎంతగా తగ్గించు కొన్నాడనగా, ఆ పట్టణములోని అతి పొట్టివాడు ఆయనను చూడగలుగు నంతగా ఆయన తగ్గి వచ్చాడు. అది నిజమేనా? అతడు జెక్కయ్య, అది నిజము. ఆయన (యేసు) మానవ జీవులలో అతి నీచముగా పిలువబడు పేరుతో పిలువబడెను. అబద్ధికుడు, దయ్యము, బెయల్జెబూబు, (దెయ్యములకు అధిపతి) అని పిలువ బడెను. ఈ ప్రపంచము ఆయనను గురించి ఆ విధముగానే తలంచినది.

ఆయన అతి క్రూర మరణము పొందెను. తలవాల్చు కొనుటకు ఆయనకు స్థలము లేకుండెను. ప్రతి సంస్థ నుండి తరిమి వేయబడెను. అయితే దేవుడు ఆయనను (యేసును) అతి ఉన్నతమునకు ఎత్తినప్పుడు, ఆయన పరలోకమును చూచుటకు క్రిందికి చూడవలసి వచ్చెను. (ఆయనను అంత ఉన్నతమునకు హెచ్చించెను.) దేవుడు వినయతలో ఉన్నాడు. ఆయనకు (యేసునకు) ఎంత గొప్ప పేరు ఇచ్చాడనగా పరలోకపు కుటుంబమంతయు ఆయన పేరున పిలువబడినది. భూమిపై ప్రతి కుటుంబము ఆయన పేరున పిలువబడినది. భూలోక కుటుంబములన్నియు ఆయన పేరున ''యేసు'' అని పిలువబడినవి. పరలోకమున ఉన్న కుటుంబములన్నియు ''యేసు'' అని పేరిడబడినవి. ప్రతి మోకాలు వంగునట్లుగా, ప్రతి నాలుక ఆయన

యుండెను. అతడు అతీత శక్తి గలిగి, సూచక క్రియలను, మహత్కార్యములను చేయుచు, మరణములను, రక్త పోరాటములను కొనసాగించుచూ ప్రతి దానికి రోమను (సామ్రాజ్యము) ఉత్పత్తి చేసినది.

మంచిది. ఆయన (యేసు) క్రూరమైన రోమను దండన ద్వారా చంపబడెను. ఓ, కొన్ని లేఖనములలో దానిని ఎలా విప్పి చెప్పగలము. జ్ఞాపకముంచుకొనుడి. యేసు క్రీస్తు రోమను దండన క్రింద మరణించెను. అది ప్రధాన దండన! నా హృదయమందు నేను ఉపదేశించుటకు కలిగి యుండు వర్తమానము, అనగా రానున్న మంచి శుక్రవారము నాడు మధ్యాహ్నము, ఈ మూడు లేక నాలుగు కార్యములు. చూశారా? **"అక్కడ వారు ఆయనను సిలువ వేశారు."** ("There they crucified Him.") **"అక్కడ"** – ఆ పరిశుద్ధమైన స్థలమందు ప్రపంచములోని అతి గొప్ప మత స్థలము యెరూష లేము. **"వారు"** – ప్రపంచములోని అతి పరిశుద్ధమైన ప్రజలు. (అలా ఉండు వారు). యూదులు, అక్కడ వారు **"సిలువ వేశారు"** – అతి గొప్ప క్రూరమైన దండన, దానిని రోమీయులు చేశారు. **"ఆయనను"** సిలువ వేశారు. ఏమిటి? జీవించిన వారిలో అతి గొప్ప వ్యక్తి! అక్కడ . . . వారు . . . ఆయనను . . . సిలువ వేశారు. ఓ, నేనేమి చెప్పగలను!

వారు ఎక్కడ నిలచి యున్నారో దానిని వారు చూడగలుగునట్లు ఆ వర్తకుల సమూహము లోనికి వెళ్లుటకు దేవుడు సహాయము చేయవలసి యున్నది. వేరు విధముగా ఉండుటకు కాదు, అసహ్యముగా ఉండుటకు కాదు గాని చూడగలుగు నట్లు వారిని కదలించి, వారి గొప్పతనములను, పరిశుద్ధ తండ్రులని, వారి "వర్తకుల మాస పత్రికలలో వేయునదంతయు బుద్ధిహీనమని తెలుపవలసి యున్నది. క్రైస్తవులు ఏ మనిషిని కూడ "తండ్రి" ("Father") అని పిలువకూడదు. వారు దానిని ప్రారంభించారు. నేను చేయగలిగిన దానినంతటిని చేయుటకు ప్రయత్నించాను. అందు వలన (ఈ టేపులు ఎక్కడికి వెళ్లుచున్నవో మీరు చూడండి.) నేను ముగింపుకు వచ్చాను. నిశ్చయముగా నేను వారికి చేయవలసినది ఏది లేదు. మంచిది.

మొదటిగా క్రీస్తును జ్ఞాపకముంచుకొనుడి. మొదటిగా ఒక నీకొలాయితుగా అది వచ్చినది. నీకొలాయితుల కాలము దేనిని కోరినది? (ఆ పేదలైన ప్రజలు) చేతులు



కాలము స్వతంత్రులుగా నిలచారు. ఆయన మరణించినప్పుడు ఆ ప్రజలు ఆయన నమ్మిన దానిపై ఆధారపడి, వారి స్వంత సిద్ధాంతములను ఏర్పరచుకొని, వారి స్వంత తలంపులలో వారిని ఎదిరించు వారినెవరినైనను త్రోసిపుచ్చిరి. ఆ విధముగా వారు మరలా కాథలిజమునకు కొంత వ్యత్యాసముతో మరలి పోయిరి. ఈనాడు అనేకులైన లూథరనులు వెనుదిరిగి వెళ్లుటకు సిద్ధముగా ఉన్నారు.

ఓ! అవును. ప్రకటన 12 లో ఆ పురాతన వేశ్య అనేక కుమార్తెలను కలిగి యున్నది. ఈ కుమార్తెలు తమ తల్లి వలెనే ఉన్నారు. వారు వాక్యమును త్రోసి పుచ్చిరి. దేవుని ఆత్మ కార్యములను నిరాకరించిరి. సంఘముపై అధికారమును జయించిరి. దేవుని ఆరాధించు అధికారము లేకుండ చేసి, వారి ద్వారాను, వారి విధానముతోనే వారిని అనుమతించిరి. అది మరేదో కాదు గాని, సాతాను నుండి వచ్చిన అవిశ్వాసపు ముద్రించబడిన మాదిరియై యున్నది.

ఎక్కడ, ఓ ఆత్మీయముగా మనమెక్కడ ఉన్నాము? మనము చీకటి అరణ్యములో ఉన్నాము. ఆ మొదటి సంఘము నుండి మనము దేశదిమ్మరులముగా ఎంతో దూరము ప్రయాణించాము. ఇప్పుడు పెంతెకోస్తు దృశ్యములో ఉన్నది. అయితే వాక్యము కనుపరచడము లేదు. అపోస్తలుల క్రమము ఈనాడు అధికముగా కనబడినను, వాక్యము కనబడుట లేదు. అది ఒక మానవ కల్పిత కార్యముగా మిగిలి పోయినది. దేవుడే తన నాయకులను సంఘమందు ఉంచేనే గాని మానవుడు కాదను సత్యమును వారు అక్రమముగా అధిగమించు చున్నారు. పేతురు రోమునందు అసలు లేనే లేడు. అయినను వారు అబద్ధమాడుచు, ఆయన అక్కడ ఉండెనని చెప్పుచున్నారు. అయితే చరిత్ర ఆయన అక్కడ లేడని నిరూపించు చున్నది. చరిత్రను చదివిన వారు అనేకులున్నారు. గాని వారు తమ ముఖములను ముడుచుకొని, అబద్ధమును నమ్ముచూ వెనుకకు మళ్లిరి. వాక్యములో "క్రీస్తు ప్రతినిధిని" ఎక్కడ చూచు చున్నాము? ఆయన స్థానమును ఎవ్వరూ పొందలేరు. అయినను అది అలా చేయబడి నప్పుడు ప్రజలు దానిని ఆమోదించిరి. "చేర్చబడిన ప్రత్యక్షతను" దేవుడు అంగీకరించి

నట్లు ఎక్కడ కనుగొందువు? ముఖ్యముగా ఆ ప్రత్యక్షత ముందివ్వబడిన దానికి పూర్తిగా వ్యతిరేకముగా ఉన్నది. అయినను దానిని వారు అంగీకరించి దాని యందు నిలచి పోయిరి. పరిశుద్ధపరచు (Purgatory) స్థలమనునది ఎక్కడ ఉన్నది? "మాస్" అను దానిని ఎక్కడ కనుగొందురు. నరకము నుండి తప్పించుకొనుటకు రుసుము చెల్లించు విధానమును ఎక్కడ కనుగొందుము? ఇవ్వన్ని ఎక్కడ ఉన్నవి? అవి వాక్యమందు లేవు. అయితే మనుష్యులు తమ పుస్తకముల యందు వీటినన్నింటిని ఉంచి, వాటి ద్వారా ప్రజలను స్వాధీనపరచుకొని భయపెడుతూ పాలించు చున్నారు. మనిషి ఒక దేవునిగా మన పాపములను క్షమించుట ఎక్కడ చూడగలము? "స్వార్థమైన తోడేళ్లు" వాటిని బలముగా వివరించు చున్నవి. అది నీకొలాయితీయము. అది సంస్థయై యున్నది. మనిషిపై మనిషి పరిపాలించుట.

దేవుని యొద్దకు మరలుడి. అది ఇప్పటికే ఎంతో ఆలస్యమై పోయినది. మారు మనస్సు పొందుడి. దేవుని చేవ్రాలు గోడపై వ్రాయబడినది. అది తీర్పును వ్రాయు చున్నది. ఆ పరిశుద్ధ పాత్రలు, అపవిత్రములుగా చేయబడు చుండగా, దేవుని ఉగ్రతను తెచ్చు చున్నవి. ఇప్పుడు పరిశుద్ధమైన వాక్యము అపవిత్రము చేయబడినది. ఆత్మ దుఃఖించు చున్నది. తీర్పు ఇక్కడున్నది. వాకిలి యందు నిలచి యున్నది. మారు మనస్సు పొందుము! మారు మనస్సు పొందుము! పెంతెకోస్తునకు తిరిగి వెళ్లుము. పరిశుద్ధాత్మ నాయకత్వమునకు మరలి వెళ్లుము. దేవుని వాక్యమునకు మరలి వెళ్లుడి. ఎందుకు మీరు మరణించెదరు?

(ఏడు సంఘ కాలముల గ్రంథము నుండి తీయబడినది.)



విధముగానే చేయును. ఆయన ప్రతిసారి ఆ విధముగానే చేయును. లేకున్న ఎడల ఆయన మొదటి పర్యాయమే పొరపడి యుండును. మనము మానవులము (మరణించు వారము) మనము తప్పిదములు చేసెదము. దేవుడు అలా చేయలేడు. దేవుని మొదటి తీర్మానము ఖచ్చితముగా ఉండును. కార్యములను చేయుటకు ఆయన ఎన్నుకొనిన మార్గము కన్నను వేరొక మంచి మార్గము ఉండనేరదు. ఆయన దానిని మెరుగుపరచడు. ఎందుకనగా అది మొదటనే ఖచ్చితముగా ప్రారంభమైనది. అది అలా కాని యెడల, ఆయన నిత్యుడు కానేరడు.

ఆయన నిత్యుడైన, సర్వాంతరయామిగా ఉన్నాడు. ఎందుకనగా ఆయన సర్వశక్తిగలవాడు. ఆమేన్! ఆయన దేవుడై ఉండదగిన వాడు. "నేను అధికముగా నేర్చుకొంటినని" ఆయన చెప్పనేరడు. ఆయన అధికముగా నేర్చుకొనడు. ఆయన జ్ఞానమునకు ఊటయై యున్నాడు. ఇక్కడ మన జ్ఞానము సాతాను నుండి వచ్చు చున్నది. దానిని ఏదెను నుండి మనము స్వంతము చేసుకొన్నాము. అక్కడ విశ్వాసమును జ్ఞానము కొరకు మార్చుకొన్నాము. హవ్వ దానిని చేసినది.

అతడు మొదటిగా అంత్య క్రీస్తు అని పిలువబడెను. రెండవ స్థితిలో అతడు అబద్ధ ప్రవక్తగా పిలువబడెను. ఎందుకనగా వాని ఆత్మ ప్రజల మధ్య రూపుదాల్చినది. ఆ తెల్ల గుఱ్ఱం మీద స్వారి చేయువాడు ప్రారంభించునప్పుడు వానికి కిరీటము లేదు. దీనిని జ్ఞాపకము చేసుకొనుడి. ఆ తరువాత వానికి కిరీటమియ్యబడెను. ఎందుకు? ప్రారంభములో అతనికి నీకొలాయితుల ఆత్మ ఉండినది. ఆ తరువాతనే మానవ శరీరమును దాల్చెను. అంతట అతనికి కిరీటమియ్యబడెను. అతడొక సింహాసనమును పొందెను. అప్పుడు కిరీటమును కూడ పొందెను.

ఆ విధముగా అతడెంతో కాలము కొనసాగెను. ముద్రలు విప్పబడు చుండగా దానిని మనము చూచాము. ఆ తరువాత కొంత కాలమునకు 'సాతాను పరలోకము నుండి త్రోసివేయబడుటను చూచాము. లేఖనముల ప్రకారము అతడు క్రిందికి వచ్చి, తనకు తాను కిరీటమును ధరించెను. దానిని కొంచెము ఆలోచించుడి, ఒక మనిషిగా అతడు కిరీటమును ధరించి, ఒక మృగముగా బయలుపడ్డాడు. అతడు శక్తి గలిగి

ఎందుకనగా సాధారణ గ్రహింపు శక్తి గల ఎవ్వరైనను, అపొస్తులుల కార్యములు, అపొస్తలులు చేసినవి కావని, అవి అపొస్తలుల యందు పరిశుద్ధాత్మ చేసిన కార్యములని తెలిసి యున్నారు.

వాటిని ఏ విధముగా సంఘ కాలముల యందు రూపొందించామో మీకు తెలియును. ఆ నాలుగు జీవులు ఆ నిబంధనను కాచి యున్నవి. అక్కడ, మత్తయి, మార్కు, లూక, యోహాను నిలచి దానిని కాయుచున్నారు. అక్కడ ఆ మత్తయి, మార్కు, లూక, యోహాను వ్రాయుట వలన ఏర్పడిన ఫలితమున్నది. అది ఆ వృక్షము నుండి వచ్చిన మొదటి కొమ్మ. అదియే అక్కడ జరిగినది. ఆ వృక్షము మరొక కొమ్మను వేసిన యెడల వారు మరొక కార్యముల గ్రంధమును దాని తరువాత వ్రాసి యుందురు. అందు వలన, మీరు చూచినట్టయిన ఆ కార్యములలో ఆ జీవము ఉండవలసి యున్నది.

'ఇప్పుడు మన సంస్థాగతమైన సంఘములను చూచిన యెడల – మెథడిస్టు, బాప్టిస్టు, ప్రిస్బిటేరియను, లూథరను, క్రీస్తు సంఘము (అలా పిలువబడినది మాత్రమే) మరియు పెంతెకోస్తులు, వారి కార్యములను చూచిన యెడల, వారిని ఎక్కడ కనుగొందుము? మీరు కనుగొనలేరు. పెంతెకోస్తులు మాత్రము దానికి కొంత చేరువగా ఉన్నారని నేను ఒప్పుకొందును. ఎందుకనగా వారు లవొదికయ సంఘ కాలము వరకు వచ్చియున్నారు. వారు సత్యమును పొందిరి గాని దానిని నిరాకరించిరి. దానితో నులువెచ్చని స్థితికి దిగజారి పోయారు. దేవుడు తన నోటి నుండి వారిని ఉమ్మి వేశాడు. అది వాక్యానుసారముగా ఉన్నది గదా! లేఖనములను మనము అబద్ధములుగా చేయలేము. అవి ఎల్లప్పుడు సత్యములుగా వున్నవి. మీ తలంపులను వాటితో చేర్చుటకు ప్రయత్నించకు. అయితే లేఖనములతో మిమ్ములను అమర్చుకొనుడి. అప్పుడు మీరు దేవునితో నడచు వారగుదురు. మీరెంతగా చేధించబడినను, ప్రక్కకు త్రోయబడినను ఫరవా లేదు. దానితో నిలచి యుండుడి.

అది మొదటిగా ఏమైనదో చూడుడి. అది పడిపోయినది. మంచిది. మొదటి సారి దేవుడు ఆ విధముగా చేసిన యెడల, ఆయన రెండవ పర్యాయమును ఆ



# 2

# నీకొలాయితీయ సిద్ధాంతము

## (The Doctrine of the Nicolaitanes)

ప్రకటన **2:15** "అటువలనే నీకొలాయితుల బోధ ననుసరించు వారును నీలో ఉన్నారు" (ఆ కార్యమును నేను సహించను.)

నేను ఎఫెసు సంఘ కాలమును మాట్లాడునప్పుడు, "నీకొలాయితు" అను పదమును తెచ్చానని జ్ఞాపకము చేసికొనుడి. ఆ పదము రెండు గ్రీకు పదముల నుండి వచ్చు చున్నది. "నీకో" అనగా జయించుట. "లావో" అనగా సంఘము. నీకొలాయితు అనగా "సంఘమును జయించుట" అను భావము. ఎందుకిది అటువంటి భయంకర కార్యమై యున్నది? ఎందుకనగా దేవుడు తన సంఘమును ఎప్పుడు గాని, రాజకీయ దృక్పధముతో ఎన్నుకొనబడిన నాయకత్వపు చేతులలో ఉంచలేదు. ఆయన తన సంఘమును, దేవునిచే అభిషేకించబడి, ఆత్మచే నింపబడుచూ వాక్యమున జీవించుచు, ప్రజలను వాక్యముతో పోషించుచు, నడిపించు వారి చేతులలో ఉంచి ఉన్నాడు. పరిశుద్ధ యాజకత్వము ద్వారా ఆరాధనలు జరుగునట్లు ఆయన (దేవుడు) ప్రజలను తరగతులుగా భాగించలేదు. నాయకత్వము పరిశుద్ధముగా ఉండవలయునన్నది నిజమే. కాని అదే విధముగా సమాజమంతయు పరిశుద్ధముగా ఉండవలసి యున్నది. ఇంకను చూచిన ఎడల, వాక్యమందు, యాజకులని, సేవకులని

అలాంటి వారు మరెవ్వరైనను, దేవునికిని ప్రజలకును మధ్యవర్తులుగా లేరు. లేక వారు ఆరాధనలో వేరుపడి ప్రభువును ఆరాధించినట్లు ఎక్కడ కూడా లేదు. అందరు ఏకమై ఆయనను ప్రేమించి సేవించవలయునని దేవుడు ఆశించుచున్నాడు. నీకొలాయితు విధానము ఆ కార్యములను పాడుచేసి నాయకులను వేరు చేయుచు, సేవకులుగా ఉండుటకు బదులుగా ప్రభువులునుగా చేసినది. నిజమునకు ఈ సిద్ధాంతము మొదటి కాలములో ఒక క్రియగా ప్రారంభమైనది. అది ప్రారంభములో రెండు రకముల క్లిష్ట స్థితులను అక్కడ ఉంచినది. ఒకటి "పెద్దలు" రెండు, పై కాపరులు (బిషప్పులు) ప్రతి సంఘ కాలమందును అనేక నాయకులున్నట్లు లేఖనము చూపు చున్నను, కొందరు (ఇగ్నేషియస్) వంటి వారు. బిషప్పు అనువాడు పెద్దలపై అధికారమును కలిగి యుండునని బోధించుటకు ప్రారంభించారు. ఇప్పుడు ఆ పెద్ద అను పదము ఆ శక్తి ఎవరుగా ఉన్నారని సూచించు సత్యమై యున్నది. బిషప్ అనగా అదే వ్యక్తి (పెద్ద) యొక్క కార్యాలయమై యున్నది. పెద్ద అనువాడు ఒక నాయకుడు, బిషప్ అనునది అతని కార్యాలయమై యున్నది. పెద్ద అనునది ఎప్పుడును దేవుని యందు అతని స్థితిని తెలుపునదై యున్నది. అతడు ఎన్నుకొనబడి నందున కాదు గాని అతని వయస్సు (ప్రభువు నందు అతని అనుభవము) ను బట్టి అతడు పెద్దగా ఉన్నాడు. ఎందుకనగా అతడు వృద్ధుడుగా ఉన్నాడు. అతడు కాలమునకు తగిన వాడును, అనుభవము గలవాడును, క్రొత్తగా వచ్చిన వాడై యుండక, నమ్మకము గలవాడునై యుండును. ఎందుకనగా, తన అనుభవము ద్వారా, ఎంతో కాలముగా క్రైస్తవ జీవితము జీవించి నందున వచ్చిన అనుభవము గలవాడై యున్నాడు. అయితే పౌలు పత్రికలలో బిషప్పు అనువాడు లేడు, పౌలు కాలమందు, ఎఫెసు నుండి మిలేతునకు పెద్దలను పిలిచినట్లు అపొ॥ కార్య. 20 వ అధ్యాయములో ఉన్నది. అక్కడ 17 వ వచన మందు, పెద్దలని పిలువబడిరి అని వ్రాయబడి యున్నది. 28 వ వచనమందు వారు నాయకులుగా పిలువబడిరి. ఈ బిషప్పులు (ఏ సందేహము లేక వారు రాజకీయ దృక్పథమందున్న వారును, పదవీ



ప్రార్థించు స్థలములకును, భోజనము చేయు స్థలములకు వెళ్లి వారు, చేతులు కొట్టుచూ పాడుటయు, భాషలు మాట్లాడుటయు, వర్తమానమును పొందుటయు చూచినప్పుడు, ఆ గొప్ప వారు తోడి వర్తకులకు, సహవాసులకు ఈ సందేశమును తీసుకొని వెళ్లలేకపోయారు. ఎందుకనగా వారు దానిని నమ్మలేరు. (నిశ్చయముగా). అందువలన వారు ఆ విధానమును వారికనుకూలముగా చక్కపరచిరి.

అప్పుడు వారు ఏకముగా కూడి ఆలోచించుటకు మొదలు పెట్టి, "ఇప్పుడు మనము దానిని వేరు విధముగా చేయుదుము." అని చెప్పుకొనిరి. యేసు ఆ మొదటి సంఘ కాలము ముగిసిన వెంటనే రెండవ అధ్యాయములో వారితో చెప్పినదేమనగా, "ఈ నీకొలాయితుల క్రియల వలన ఒక విధముగా నీకు వ్యతిరేకముగా ఉన్నాను." నీకొ–జయించు వాడు. సంఘమును జయించు వాడు. వేరు విధముగా చెప్పవలయునన్న ప్రతి ఒక్కరు ఏకముగా ఉండుటకు బదులుగా, ఒక వ్యక్తిని పరిశుద్ధునిగా చేయదలచారు. వారు దేని నుండి వచ్చారో ఆ విగ్రహారాధన విధమునకు దానిని మార్చుటకు ప్రయత్నించి, చివరకు ఆ విధముగానే చేశారు.

ఇప్పుడు గమనించండి. మొదటిగా – నీకొలాయితులు. బైబిలు నందు ఈ నీకొలాయితులు అంత్య క్రీస్తుగా పిలువబడిరి. ఎందుకనగా అది ఆది క్రీస్తు సిద్ధాంతమునకును అపోస్తలులకును విరుద్ధమైనది.

ఈ మనుష్యుని పేరును పిలచుటకు నేను ఇష్టపడుట లేదు. ఇతడొక గొప్ప వ్యక్తి. కొన్ని సంవత్సరములకు ముందు అతని కూడికలలో నేనుంటిని. నేను అక్కడ ఉన్నానని అతడు ఎరిగి యుండెను. ఎందుకనగా అతనితో అప్పుడు నేను చేతులు కలిపాను. అప్పుడు అతడు చెప్పినదేమనగా, "వారు పెంతెకోస్తు అని పిలచిన దానిని ఈనాడు మనము కలిగి యున్నామని మీకు తెలియును. వారు అపోస్తలుల కార్యముల గ్రంథముపై ఆధారపడి యుండిరి. ఆ క్రియలు కేవలము సంఘము యొక్క పై కార్యములై యున్నవి" అని చెప్పెను.

బైబిలును చదివిన ఒక గొప్ప వ్యక్తి ఆ విధముగా చెప్పునని మీరు ఊహించ గలరా? అది పరిశుద్ధాత్మ వలె కనబడుట లేదు. ఆ విధముగా ఇక్కడ లేదు.

ప్రారంభమయ్యారు. అయితే ప్రక్కకు తొలుగుటకు కూడ ప్రారంభమయ్యారు. ఇప్పుడు వారెక్కడున్నారో మీరు చూడ గలరు.

ఇప్పుడు పెంతెకోస్తు తప్పిపోవు చున్న ఈ వేగముతో వారు వెళ్లి యుండిన యెడల రెండు వేల సంవత్సరములు వెళ్లవలసిన పని లేదు. ఒక్క శతాబ్దములోనే వారు కాథలిక్కు సంఘమున కన్నా ఎంతో దూరముగా తొలగిపోయి ఉందురు. అది వాస్తవము.

ఇప్పుడు ఈ తెల్ల గుఱ్ఱముపై స్వారి చేయు వానిని గమనించండి. మనము ఈ ముద్రను విప్పు వరకు ఆ వెనుకటి చరిత్రను కొంచెము తీసికొందము. ఇప్పుడు గమనించండి. ఈ తెల్ల గుఱ్ఱముపై స్వారి చేయువాడు బయలువెడలినప్పుడు అతడు మూడు స్థితులలో పని చేశాడు. గత రాత్రి నేను మీకు నిరూపించినట్లు ఆ దయ్యము ఒక త్రిత్వములో ఉన్నది. అది దేవుని పోలి యున్నది. అయితే అన్ని సమయము లందును ఒక్క దయ్యమే మూడు స్థితుల యందు పని చేయుచున్నది. వాని తరగతులను గమనించుడి. మొదటిగా అతడు (తెల్ల గుఱ్ఱము రూపములో) వచ్చు చున్నాడు.

పరిశుద్ధాత్మ వారిపై వ్రాలినప్పుడు ప్రజలలో సమస్తమును సమానముగా ఉండినది. దేవుని ఆత్మ వారిపై ఉండినందున ఆ అపొస్తలులు ఇంటింటికి వెళ్లి ప్రజలతో రొట్టె విరచిరి. అప్పుడు అనేకమైన సూచనలు, ఆశ్చర్య కార్యములు జరిగినవి. మొదటిగా సాతాను పైకి వచ్చుటకు గాను సణుగుటకు ప్రారంభించినది. ఆ తరువాత ఆ దేశపు పేదవారు, బానిసలు పరిశుద్ధాత్మను పొంది సాక్షమిచ్చుచు అనేక స్థలములకు వెళ్లిపోయిరి. వారి గురువును గూర్చి వారు సాక్ష్యమిచ్చారు.

ఆ తరువాత సైన్యపు అధిపతుల వలె, అనేక రకముల అధికారములలో పేరు గాంచిన అనేక రకముల ప్రజలు బయలుదేరారు. వీరు ఆ గొప్ప సూచక క్రియలను, మహత్కార్యములను, ఆ మనుష్యుల యొక్క ధైర్యసాహసములను చూచినప్పుడు, క్రైస్తవమును అంగీకరించిరి. అంతట ఈ కీర్తి గాంచి క్రైస్తవమును అంగీకరించిన వారు ఆ పేదవారితో కలసి వారు వెళ్లు పాతబడిన గృహములకును,



వ్యామోహపరులు) పోలు చెప్పిన నాయకులు అను భావమునకన్నను, తమ సంఘములలో అక్కడి పెద్దల కన్నను అధిక అధికారము కలిగి యున్నారు. ఇప్పుడు వారికి ఒక బిషప్పు అనగా అధికమైన అధికారములతో అనేకులైన పెద్దలపై అధికారిగా యుండుట అనుభవముగా ఉన్నది. అటువంటి తలంపు ఆత్మీయముగానో లేక చారిత్రకముగానో ఎక్కడను లేదు. అయినను పాలికార్పు వంటి గొప్ప మనిషి కూడ ఆ సంస్థల వైపుకు వాలి పోయాడు. ఆ విధముగా అది ఒక క్రియగా ఆ మొదటి కాలములో ప్రారంభమై ఆ తరువాత ఒక సిద్ధాంతముగా అమలుపర్చబడినది. అది ఈ నాటికి ఆ విధముగానే ఉన్నది. బిషప్పులు ప్రజలపై వారి అధికారమును చూపుచూ వారికిష్టము వచ్చినట్లు నడచుకొనుచున్నారు. సేవలో ఆ విధముగా తమ్మును అధికపరచుకొను చున్నారు. ఇది పరిశుద్ధాత్మ నడుపుదలను నిరాకరించు చున్నది. "పౌలును, బర్నబాయు నేను పిలచిన సేవకు వేరు చేయుడి" అని వారు చెప్పెదరు. ఇది పూర్తిగా వాక్య వ్యతిరేకమును, అంత్య క్రీస్తుగను ఉన్నది. మత్తయి 20:25–28 "గనుక యేసు తన యొద్దకు వారిని పిలచి అన్య జనులలో అధికారులు వారి మీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. **మీలో అలాగుండ కూడదు.** మీలో ఎవరు గొప్పవారై యుండగోరునో వాడు మా పరిచారకుడై యుండ వలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండ వలెను. అలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను." మత్తయి 23:8-9. "మీరైతే బోధకులని పిలువబడవద్దు. ఒక్కడే మీ బోధకుడు, మీరందరు సహోదరులు మరియు భూమి మీద ఎవనినైనను తండ్రి అని పేరు పెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రి; ఆయన పరలోక మందున్నాడు."

ఇంకను అధికముగా దీనిని వివరించుటకు, నీకొలాయిత్యమును ఈ విధముగా వివరించెదను. మీరు ప్రకటన 13:3 ను జ్ఞాపకమునకు తెచ్చుకొనుడి. అక్కడ ఇలా

చెప్పబడినది, "దాని తలలలో ఒక దానికి చావు దెబ్బ తగిలినట్టుండెను; అయితే ఆ చావు దెబ్బ మానిపోయెను. గనుక భూజనులదరు ఆ మృగము వెంట వెళ్లుచు ఆశ్చర్యపడుచుండిరి." ఆ దెబ్బ తగిలిన తల విగ్రహారాధన చేయు రోమను సామ్రాజ్యముగా ఉన్నదని మనకు తెలియును. అది ఆనాటి ప్రపంచ రాజకీయ శక్తిగా ఉండినది. ఈ తల మరలా "రోమను కాథలిక్ ఆత్మీయ సామ్రాజ్యముగా" పైకి వచ్చినది. ఇప్పుడు దీనిని బహు జాగ్రత్తగా గమనించుడి. ఆమె జయమున్నకై ఆ రాజకీయ విగ్రహారాధన రోము ఏమి చేసినది? అది (రాజ్యములను) "విభాగించి – జయించినది." అది రోమను బీజమై యున్నది. "విభాగించి – జయించుట." దాని ఇనుప నోటి పండ్లు, చీల్చి చెండాడి మ్రింగి వేసినది. అది ఎవరిని చీల్చి, మ్రింగి వేసినదో వారు మరలా పైకి రాలేక పోయారు. ఆ విధముగా కార్తేజ్ అను పట్టణమును నాశనము చేసి దానిపై ఉప్పును చల్లి వేసినది. ఆ యినుప బీజము దానిలో అలాగే ఉండుచూ, అబద్ధపు సంఘముగా పైకి వచ్చినది. ఆ విధముగానే దాని తత్వము కూడా మిగిలి పోయినది – "విడదీయుచు – జయించుట" అదే నీకొలాయితుల తత్వము. దానిని దేవుడు సహించుట లేదు.

ఇప్పుడీ పొరపాటు సంఘము లోనికి ప్రాకి పోయినదని ప్రఖ్యాతి గాంచిన చరిత్రాత్మిక సంఘటనగా ఉన్నది. ఈనాడు ప్రజలు బిషప్పు కార్యాలయముపై తమ దృష్టిని ఉంచుచున్నందు వలన ఈ పదవి అధిక విద్య గలవారికిని, ధన సంపన్నులకును, రాజకీయ మనస్తత్వము గల వారికి ఇచ్చు స్థితికి ఫలితమైనది. మానవ జ్ఞానము, వారి కార్యక్రమములు, దైవీక జ్ఞాన స్థానమును ఆక్రమించుటకు ప్రారంభమైనది. ఇకపై పరిశుద్ధాత్మ ఆధిక్యత లేకపోయినది. ఇది నిజముగా భయంకరమైన దుష్టశక్తియై యున్నది. ఎందుకనగా బిషప్పులు, క్రైస్తవ గుణ లక్షణములను త్రోసిపుచ్చుచు, లేక సేవకులకు సంఘమందు వాక్య విషయమైన అధికారములను త్రోసివేసి వేరు కార్యములు, ఉత్సవములను జరుపుటకును వాటిని నడిపించుటకును ప్రారంభించిరి. ఇది అక్రమకారులు మందను చీల్చుటకు అనుమతించినది.



# 3

# నీకొలాయితుల క్రియలు వారి సిద్ధాంతములు (అంత్య క్రీస్తు ఆత్మ)

## (The Deeds and Doctrine of the Nicolaitanes The spirit of Anti-Christ)

ఇప్పుడు అంత్య క్రీస్తు కొద్ది కొద్దిగా వచ్చుచుండుటను మీరు గమనించవలయునని నేను ఇష్టపడు చున్నాను. మీరు దీనిని వినునప్పుడు . . .

ఇప్పుడు నా కాథలిక్ సహోదరులకు నేను చెప్పునదేమనగా ఒక్క నిమిషము నెమ్మదిగా కూర్చొని ప్రొటెస్టెంటులు ఎక్కడ ఉన్నారని చూచెదము; మనమందరము ఎక్కడ ఉన్నాము చూడండి.

ఆ మొదటి సంఘమును గమనించి చూడండి. కాథలిక్ సంఘము తాను మొదటి నిజ సంఘమని చెప్పుకొనుచున్నది. వారు నిజమే చెప్పుచున్నారు. అప్పుడు వారు అలాగే ఉండిరి. పెంతెకోస్తులోనే వారు ప్రారంభమయ్యారు. అక్కడే కాథలిక్ సంఘము ప్రారంభమైనది. ఒకప్పుడు నేను దానిని నమ్మలేకపోయాను. అయితే చరిత్రను చదివిన తరువాత, అది సత్యమని గ్రహించాను. వారు పెంతెకోస్తులోనే

బడునని చెప్పుచూ వచ్చిరి. అది సత్యము కాదు. రెండవ శతాబ్దములో చిన్న బిడ్డలకు బాప్తిస్మమిచ్చుచూ వచ్చిరి. మారు మనస్సు బాప్తిస్మమును అలవరించారు. ఈనాడు ప్రజలు మిళితమై పోవుటకు ఆశ్చర్యము లేదు. అప్పుడు వారు ఆ విధముగా మిళితమై పోయినప్పుడు, వారు పెంతెకోస్తుకు అతి సమీపములో ఉండిరి. ఇప్పుడు వారు ఎంతో కలవరము చెంది యున్నారు. ఎందుకనగా వారు ఆది (మొదటి) సత్యమునకు దూరమై 2000 సంవత్సరములైనవి.

ఓ, దేవుని సంఘమా, నీకు ఒక్క నమ్మిక మాత్రమున్నది. వాక్యమునకు తిరిగి వచ్చి దానితో నిలచి పొమ్ము.

"ఏడు సంఘ కాలముల పుస్తకము నుండి తీయబడినది."



మానవ కల్పిత సిద్ధాంతములతో హెచ్చిరింపబడిన బిషప్పులు, వాక్యానుసారముగా ఆ స్థలములకు వచ్చిన వారు కారు. మరొక మెట్టుగా మత వారసత్వములో కట్టబడునట్లు వారికి బిరుదుల నిచ్చిరి. ఆ తరువాత వారు బిషప్పులపై, ఆర్చ్ బిషప్పులుగాను ఆర్చ్ బిషప్పులపై కార్డినల్సుగాను ఆ తరువాత మూడవ అధికారముగా "పోప్" అను బిరుదుతో అందరిపై అధికారిగా నియమింపబడిరి. అతడు ఒక ప్రధాన గురువగుచున్నాడు.

ఈ విధముగా ఆ నీకొలాయితుల సిద్ధాంతమును బబులోనీయముతో క్రైస్తవ మిశ్రితముగా మారినది. ఈ రెండును యెహెజ్కేలు 8:10. వచనమునకు ఖచ్చిత ఫలితములుగా ఉన్నవి. "నేను లోపలికి పోయి చూచితిని; అప్పుడు ప్రాకెడి సకల జంతువుల ఆకారములును హేయమైన మృగముల ఆకారములను, అనగా ఇశ్రాయేలీయుల దేవతల విగ్రహములన్నియు గోడ మీద చుట్టును వ్రాయబడి యున్నట్లు కనబడెను." ప్రకటన 18:2. "అతడు గొప్ప స్వరముతో ఆర్భటించి యిట్లనెను, – మహాబబులోను కూలిపోయెను. కూలిపోయెను. అది దయ్యములకు నివాస స్థలమును, ప్రతి అపవిత్రాత్మకు ఉనికిపట్టును, అపవిత్రమును అసహ్యామైన ప్రతి పక్షికి ఉనికి పట్టును ఆయెను."

ఇప్పుడీ నీకొలాయితుల సిద్ధాంతము, అనగా సంఘములో స్థాపించబడిన ఈ ఆజ్ఞ అధికముగా ప్రజల చేత ఆకర్షించబడలేదు. ఎందుకనగా వారు పత్రికలను చదువ గలిగి యుండిరి, లేక కొందరు భక్తులచే వ్రాయబడిన వాక్యమందు సులభముగా ఉండిరి. అందువలన సంఘము ఏమి చేసినది? నీతిమంతులైన ఉపదేశకులను వెలివేసినది. ఆ లేఖన చుట్టలను తగుల బెట్టినది. వారు ఇలా చెప్పెదరు, "వాక్యమును చదువుటకు దానిని గ్రహించుటకు ఒక ప్రత్యేక విద్య కావలసి యున్నది. పేతురు తన పత్రికలో పౌలు చెప్పిన అనేక సంగతులు గ్రహించుటకు కష్టమైనవి, అని చెప్పి యున్నాడందురు. ప్రజల నుండి వాక్యమును దూరపర్చిన తరువాత, ఆ ప్రజలు కేవలము ఆ యాజకుడు చెప్పునదేదో దానిని వినుటకును ఆ విధముగా చేయుటకును

ప్రారంభించిరి. దానినే వారు దేవునిగాను, ఆయన పరిశుద్ధ వాక్యముగాను పిలచుటకు ప్రారంభించిరి. ఆ యాజకులు ప్రజా హృదయములను, వారి జీవితములను తమ స్వంతము చేసికొని, వారి ఎదురు లేని యాజకత్వమునకు బానిసలుగా చేసికొనిరి.

ఇప్పుడు మీరు దీనిని ఋజువు చేయదలచిన, అనగా కాథలిక్ సంఘము ప్రజల హృదయములను, వారి జీవితములను తమ స్వాధీనమందుచుకొనిన దానిని ఋజువు చేయదలిచిన "తియోడోసియస్ - X శాసనములను వినుడి. మొదటి తియోడోసియస్ శాశనము.

ఆ మొదటి రోమను సంఘముచే బాప్తిస్మము పొందిన వెంటనే ఆ గ్రంథము వ్రాయబడినది. "ముగ్గురు చక్రవర్తులమైన మేమును, మా ప్రజలును పేతురు రోముకు బోధించిన మతమును నమ్మకముగా చేపట్టి యుందుము. ఆ మతము పారంపర్యముగా విశ్వాసముచే భద్రపరచబడి, ఇప్పుడు ప్రధాన గురువుగా ఉన్న వాని ద్వారాను, రోమన దేమాసస్ మార్గము పీటరు ద్వారాను, అలెగ్జాండ్రియా బిషప్పు ద్వారాను, అపొస్తలుల సంస్థకు చెందిన, పరిశుద్ధ అపొస్తలుడు అను వాని ద్వారాను సువార్త సిద్ధాంతము ద్వారా నడిపించబడు చున్నది. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను ఏక దైవత్వమందు పరిశుద్ధ త్రిత్వమందు విశ్వాసముంచుదుము. " పై విశ్వాసమును చేపట్టి యున్న వారిని కాథలిక్ క్రైస్తవులుగా మేము శాసించు చున్నాము. మిగిలిన మతములను వెంబడించు వారు బుద్ధిహీనులుగా ముద్రింపబడుదురు. వారి సంఘ నామములను నిరాకరించు చున్నాము. పరిశుద్ధ తీర్పు నిశేదముతో పాటు వారు మా అధికారము పొందిన వారు విధించు జరిమానాను ఎదురు చూడవలసి యుండును. ఆ అధికారము పరలోక జ్ఞానముతో కూడినదై యుండును." అని ఆ శాశనము వ్రాయబడినది.

ఈ చక్రవర్తి జారీ చేసిన పదిహేను శిక్షా శాసనముల అనేక సంవత్సరములు, సువార్తికుల అధికారమును లేకుండా చేసినది. ఈ మతమును అమలుపరచుటకు గాను, వారిని ప్రభుత్వ కార్యాలయముల నుండి తీసివేయుచూ, జుల్మానాలతో



భయపెడుతూ, వారిని వెలివేయుచూ, చివరికి కొందరిని మరణమునకును అప్పగించిరి.

ఇది ఏమిటో మీకు తెలియునా? మన మీనాడు అలాంటి అధికృతచే నడిపించబడుచున్నాడు.

రోమను కాథలిక్ సంఘము తనను తల్లి సంఘముగా పిలచుకొను చున్నది. ఆ సంఘము తనను మొదటి, నిజ సంఘముగా పిలచుకొను చున్నది. అది నిజమునకు వాస్తవమే. వెనుకబడి పాపములో ప్రవేశించిన నిజ మొదటి రోమను సంఘముగా అది ఉన్నది. మొదటిగా ఆ సంఘమే సంస్థగా మారిపోయినది. ఆమె యందే నీకొలాయితుల సిద్ధాంతమును, వారి క్రియులును కనబడినవి. ఆమె తల్లి కాదని ఎవ్వరూ దానిని నిరాకరించరు. ఆమె కుమార్తెలను ఉత్పత్తి చేసికొన్నది. ఒక కుమార్తె తన తల్లి ద్వారా వచ్చునదై యున్నది. రోమా ఏడు కొండలపై ఒక స్త్రీ ఎర్రటి వస్త్రమును ధరించి కూర్చొని యున్నది. ఆమె ఒక వేశ్యయై కుమారైలను కన్నది. ఆ కుమార్తెలు మరెవరో కారు గాని ప్రొటస్టంటు సంఘములే. అవి ఆమెలో నుండి వచ్చినవి. ఆ తరువాత సంస్థలుగా మారి, నీకొలాయితీజములోకి వెళ్లిపోయినవి. ఈ సంఘ కుమార్తెల తల్లి మహా వేశ్యగా పిలువబడినది. (ప్రకటన : 17) ఆ స్త్రీ వివాహ నిబంధనలకు విశ్వాసఘాతకురాలు. ఆమె దేవునికి వివాహము చేయబడినది గాని, దయ్యముతో వ్యభిచరించుటకు తిరిగి వెళ్లి పోయినది. ఆ వ్యభిచారములో ఆమె లాంటి కుమార్తెలనే కన్నది. ఆ తల్లి కుమార్తెల సంయుక్తమే వాక్య వ్యతిరేకమై, ఆత్మ వ్యతిరేకమై చివరకు కొద్ది కొద్దిగా అంత్య క్రీస్తుగా మారిపోయినది. అవునండి. **అదియే అంత్య క్రీస్తు.**

ఇప్పుడు నేను చాలా దూరము వెళ్లక మునుపు దీనిని చెప్పుటకు ఇష్టపడు చున్నాను. ఆ పూర్వపు బిషప్పులు తమ్మును వాక్యమున కంటే అధికముగా ఎంచు కొనిరి. వారు ప్రజలతో, తమ పాపములను ఒప్పుకొనిన ఎడల వారి పాపములు మన్నింప